తెలుసునా!
తెలుగు సదస్సు నార్త్ అమెరికా
TelusuNA! Telugu Sadassu North America

# ఏప్రిల్ 2012 – క్విజ్

కూర్పు : రఘువర్మ బసవరాజు

1. గాథాసప్తశతి లోని మహిళారచయితల తర్వాత – మనకు తెలిసిన తొలి తెలుగు రచయిత్రి, ఆవిడ ప్రసిద్ధ రచన –

   అ). తరిగొండ వెంగమాంబ, నరసింహ శతకం

   ఆ). తాళ్ళపాక తిరుమలాంబ, సుభద్రా కళ్యాణం

   ఇ). మొల్ల, రామాయణం

   ఈ). మల్లవరపు సుబ్బమ్మ, కళావతి చరిత్ర

2. తొలి తెలుగు నవలా రచయిత్రి, ఆవిడ నవల

   అ). వాసిరెడ్డి సీతాదేవి, సమత

   ఆ). ఏ. పి. పిరాట్టమ్మ, శోభావతి

   ఇ). జయంతి సూరమ్మ, సుదక్షిణ చరిత్ర

   ఈ). మల్లవరపు సుబ్బమ్మ, కళావతి చరిత్ర

3. “ఆంధ్రగీర్వాణ మహాకృతులుండగా నిప్పుడీ కృతి వినవేల యనక

భక్ష్యములుమెక్కి యావల పచ్చడియును నంజుకొనిన విధంబున" తన "వేంకటాచల మహాత్మ్యం" కావ్యాన్ని చదవండని రుచికరంగా చెప్పిన మేటి తెలుగు కవయిత్రి

అ). తరిగొండ వెంగమాంబ

ఆ). తాళ్ళపాక తిరుమలాంబ

ఇ). మొల్ల

ఈ). మల్లవరపు సుబ్బమ్మ

4. 1996 తెలుగు విశ్వవిద్యాలయం వారి విశిష్ట పురస్కారాన్ని అందుకొన్న ప్రప్రథమ రచయిత్రి, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ బహుమానం 5 సార్లు పొంది 1999 లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేత "ఆత్మ గౌరవ పురస్కారం" తో సత్కరింపబడ్డ తెలుగు మహిళ –

అ). వాసిరెడ్డి సీతాదేవి

ఆ). ఇల్లిందల సరస్వతీ దేవి

ఇ). భానుమతీ రామక్రిష్ణ

ఈ). కె. రామలక్ష్మి

5. 1982 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేత నిషేధించబడి మళ్లీ 1982 లోనే ఆందోళనల ఫలితంగానూ, కోర్టు ఉత్తర్వుల మూలంగానూ ఆ నిషేధం తొలగించబడ్డ ప్రఖ్యాత రచయిత్రి నవల?

అ). మాలపల్లి

ఆ). మట్టిమనిషి

ఇ). మరీచిక

ఈ). రాబందులు, రామచిలుకలు

6. స్త్రీ కేంద్రంగా స్త్రీ సమస్య లే ప్రధాన ఇతివృత్తాలుగా ఎన్నో విశిష్ట రచనలనందించి వస్తువు లోనూ శైలి లోనూ తెలుగు సాహిత్యం లో విప్లవ సదృశమార్పులను తెచ్చి తెలుగు సాహిత్యం లో "అచలం" అయిన స్థానం సంపాదించుకొన్న మహారచయిత ఎవరు? ఆయన తొలి నవల "శశిరేఖ" ఏ సంవత్సరం లో ప్రచురింపబడింది? 1927 లో ప్రచురింపబడి సంచలనం సృష్టించి (శరీరదానం అని అర్థమిచ్చే) ప్రసిద్ధమైన ఆయన రచన పేరేమిటి?

7. "మధుర కవి" కుమార్తె; కవయిత్రి గానే కాక "ఆంధ్ర కవయిత్రులు" వంటి విశిష్ట రచనలతో పరిశోధకురాలు గా కూడా పేరు గడించి "కళాప్రపూర్ణ", "కవయిత్రీ తిలక" వంటి బిరుదులు పొందిన స్త్రీ మూర్తి -

అ). ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ

ఆ). కాంచనపల్లి కనకమ్మ

ఇ). చావలి బంగారమ్మ

ఈ). కె. రామలక్ష్మి

8. "అత్తగారి కథలు" ఎవరివి?

అ). పురాణం సీత

ఆ). ముప్పాళ రంగనాయకమ్మ

ఇ). భానుమతీ రామక్రిష్ణ

ఈ). కె. రామలక్ష్మి

9. "చావటానికి మా దగ్గరకు రాకండి

బతకటానికి నానాచావు చస్తున్న వాళ్ళం" అన్న స్త్రీ వాద రచయిత్రి "పోపూరి లలిత కుమారి" కలం పేరు –

అ). సౌదామిని

ఆ). ఓల్గా

ఇ). శార్వరి

ఈ). మంజుశ్రీ

10. గిరీష్ కర్నాడ్ నాటకాలను తెలుగు లో అనువాదాలు చేసి కేంద్ర రాష్ట్ర సాహిత్య అకాడెమీ పురస్కారాలను అందుకున్న రచయిత్రి; "నూరేళ్ళపంట"

(వంద మంది రచయిత్రుల కథలు) బృహత్సంకలనకర్త; మన “తెలుసునా”

సదస్సుకు సుపరిచితురాలు –

అ). వైదేహి శశిధర్

ఆ). భార్గవీ రావు

ఇ). మందరపు హైమవతి

ఈ). వసుంధరా దేవి